# గత్యంతరం

శ్రీమతి కొమర్రాజు పద్మావతి

మా తల్లిదండ్రులు నా పెళ్ళి చిన్నప్పుడే చేసేశారు. నేనప్పుడు స్కూల్లో చదువుతుండేదాన్ని. నన్ను ఇస్తానన్న అబ్బాయిని నేనెరుగుదును. నాకు ఆ అబ్బాయంటే ఏమాత్రంకూడా యిష్టంలేదు. అందుకని, మా అమ్మా వాళ్ళవద్ద నేనతన్ని చేసుకోనని కాళ్ళా వేళ్ళాపడి ప్రాధేయపడ్డాను. ఎంతో చివరకి వేడుకున్నాను. ఏడ్చాను కూడా. కాని, లాభం లేకపోయింది. మావాళ్లు అతను ధనవంతుడుకదా అనుకున్నారు. అతని తల్లిదండ్రులు కూడా, నా సంబంధం అంటే, అంతగా ఇష్టపడలేదు. అతను చదువులో, ప్రతీ సంవత్సరం పల్టీలు కొడుతూ వుండేవాడు. నేను ప్రతీయేడూ, తప్పకుండా ప్యాసవుతూ వుండేదాన్ని. ఆ అబ్బాయికి నా మీదవుండే మోజు, నన్నే చేసుకోవాలనే పట్టుదల చూసి పెండ్లి నిశ్చయించారు.

నా పెండ్లి అయింది. అతనితోపాటు నేనుకూడా బొంబాయి చేరుకున్నాను. ఆనాటినుండీ, కష్టాలు ఒకదాని తర్వాత మరొకటి మీద విరుచుకుపడ్డం మొదలెట్టాయి. నన్ను కాలేజీకి పోనివ్వడు; చేతికి దమ్మిడీ ఇవ్వడు. ఒక రాజకీయాలేమిటి? సంఘసంస్కారణేమిటి? రాత్రింబవళ్లూ ఒకే సంఘర్షణ!

చిట్టచివరికి, ఏదో విధంగా, ఒక స్కూలు లైబ్రరీలో నౌకరీ కుదుర్చుకున్నాను. ఈ ఆసరా దొరకగానే, తిరిగి నేను కాలేజీలో చేరాను. ఆయన దుకాణానికి వెళ్ళగానే నేను ఇంటికి తాళం వేసి, కాలేజీకి పోయేదాన్ని. కొన్ని గంటలు కాలేజీలోనూ, కొన్నిగంటలు లైబ్రరీలోనూ కాలం గడిపేదాన్ని. ఈ సంగతి ఎప్పటికైనా తెలియకుండా ఉంటుందా? ఇంకేం! తెలియగానే అతను భగ్గున మండిపడ్డాడు. నన్ను గదిలోపెట్టి తాళంవేశాడు. ఇంకా నాకు జన్మఖైదే!

“నీకు స్వతంత్రం ఎక్కువై పోయిందే యీమధ్య. ఇంక నిన్ను వాకిట్లోకూడా అడుగు పెట్టనివ్వను.” అని గదమాయించాడు.

నేనామాట విన్నప్పటినుంచి, కంటికి మంటికి, ఏకధారగా ఏడుస్తూవుండేదాన్ని. అంతకంటె నాచేత ఏమౌతుంది? అతను చివరికి నన్ను ఖైదులోంచి వదలక తప్పిందికాదు. లేకపోతే, ఆయనకు తిండీ, తిప్పలూ ఎట్లా! ఈసారి ఆయనకు తెలిసే, నేను మళ్ళీ నా పనిలోనూ చదువులోనూ నిమగ్నురాలైనాను. మళ్ళీ మాటి మాటికి మా యిద్దరిమధ్యా నిప్పురగులుకుంటూనే వుంది. నారోజులన్నీ ఏడుపుతోనే గడుస్తున్నాయి.

ఇంతట్లోకే యుద్ధం ఆరంభమైంది

జపానువాళ్ళ పైశాచిక సైన్యాలు బర్మా సరిహద్దులుదాటి మాతృదేశంలో కాలు పెట్టాయి. స్వదేశ సంరక్షణకు నడుం బిగించవలసిన క్లిష్టసమయం వచ్చింది. "ఆడవాళ్ళనుకూడా యుద్ధంలోకి తీసు కుంటాము" అని పత్రికల్లోపడిన ప్రక టన చూశాను. "అమ్మయ్యా. బ్రతుకు జీవుడా" అనిపించింది. వెంటనే రిక్రూ టింగు ఆఫీసుకువెళ్ళి నా పేరు ఇచ్చాను. ఇంటికివచ్చి "ఇంకా నేను నీ చేతుల్లో లేనులే. నేను సైన్యంలో చేరాను" అని ఆయనకు చెప్పేసు. ఇంత చూసుకో అయన ఎగిరాడు. జుట్టు పీక్కున్నాడు. అంతకంటె నన్నేంచేస్తాడు? పంజ రంలో చిలుక పైకెగిరిపోయింది.

నాలుగేళ్ళు నర్సుగా యుద్ధంలో సేవ చేశాను. యుద్ధం ముగిసింది. మళ్ళీ మొదటి సమస్యే ఎదురైంది, ఇప్పుడు ఎక్కడికి వెళ్ళను?

అయన ఆ వూళ్ళోనే వున్నాడు. ఈ నాలుగేళ్ళలో గుణం మారకూడదా? అతనితో ఏదోవిధంగా రాజీపడితేనో! నిశ్చయం చేసుకున్నా. నా హృదయం ఆనందంతో ఉర్రూతలూగింది. ధైర్యం చేసి అయనకి ఒక ఉత్తరం వ్రాశాను. ఆయన వుంటున్న యింటికి వెళ్ళాను. నాఅనుమానం రూఢి అయింది. పుకారు నిజమైంది. భోగం కనకం అతనివళ్ళో పడుకుని సరసాలాడుతుంటే నే కళ్ళారా చూశాను. ఏం దృశ్యం? ఏం సన్ని వేశం? నా మనస్సు వికలమైంది; గుండె బ్రద్దలైంది: మనస్సు విరిగి పోయింది. ఆవేశంతో అదిరిపోయాను.

"మన యిద్దరికి పడదని మీకు తెలుసు. మనం ఎట్లాగూ సుఖరిగావుండ లేము. మీ జీవితం పాడు చేసుకోవద్దు. నా జీవితం పాడుచెయ్యవద్దు. నన్ను ఇంక మీమనస్సులో నుంచి తుడిచివేసు కోండి. భోగం కనకాన్నే పెండ్లి చేసు కుని సుఖపడండి. మీయిల్లు బాగు పడు తుంది. మీతల్లిదండ్రులు సంతోషిస్తారు" అని కుండబ్రద్దలు కొట్టినట్లు మనసులో వున్నదంతా ధైర్యంగా చెప్పేసాను. నాకళ్ళు చెమ్మగిల్లాయి.

ఆయనకు త్రాగుడుఅలవాటైనట్లుంది. సారాయి వాసన గప్పుమంది. నేనెంతో ఆవేశంతో అన్నానే గాని, ఆయనలో చాలామార్పు వచ్చినట్లు భ్రమపడ్డాను. ఎర్రగా చింత నిప్పుల్లా మెరుస్తున్న కళ్ళతో నావైపు నిర్ఘాంతపడి చూస్తు న్నాడు.

"ఈ నాల్గు సంవత్సరాలనుంచీ నాకు చదివి తెలుసుకొనే టందుకూ ఆలోచించే టందుకూ ఎంతో అవకాశం దొరికింది. నీకిష్టంలేకుండానే నాకు నీమీదవుండే ప్రేమ కొద్దీ నిన్ను పెళ్ళిచేసుకుని నీకెంతో ద్రోహంచేసాను. కాని నిన్ను నేనంతగా ప్రేమిస్తున్నానని నీవు అను కోవు. ఇప్పుడు నువ్వునన్ను మళ్ళీపెండ్లి చేసుకోమంటున్నావు. సరేకాని దానివల్ల నేను సుఖపడతాననే నమ్మకం ఏమిటి? నీకు సుఖంలేకపోతే నాకేం సుఖం? నీవు అట్లా ఎప్పుడూ అనుకోవద్దు సుమా!" అంటూ దీనంగా మనస్సు కరిగేలా ప్రార్థించాడు.

అతనన్నమాటలన్నీ నే నెంత

(మిగతా 56 వ పేజీలో)

పుచ్చేవారు తమ్ము తాము మోసపుచ్చు కుంటున్నారన్నమాటగాని ప్రకృతి రహస్యాలను గ్రహించడంలేదు.

క్రిందటి శతాబ్దములో మార్క్స్, ఎంగెల్సులు చెప్పిన విషయమొకటి ఈ శతాబ్దంలో శాస్త్రజ్ఞానంలో వచ్చిన ఈ కొత్త అభిప్రాయం పోలిక గలిగి వున్నాయి. మార్క్స్, ఎంగెల్సుల సిద్ధాంతం ప్రకారం ఒక వ్యక్తియొక్క జీవితములో ఛాన్సుయొక్క పాత్ర ఎక్కువగా ఉండి అది అనిర్ణయమైనప్పటికీ, సమాజంయొక్క చరిత్ర నిర్ణయమైనది; అది కొన్ని సూత్రాల ప్రకారం నడుస్తుంది, దానిని తెలిసికొనగలము. ఒక ఎలక్ట్రానుగతి అనిర్దేశ్యమైనాకూడా ఎలక్ట్రాను సమూహంగతి ఏలాగు నిర్ణయమైనదో ఒకమానవుని వ్యక్తిగతజీవితం ఎంత అనిర్దేశ్యమైనా, మానవ సమాజం చరిత్ర నిర్ణయమైన క్రమమైన పద్ధతిలో పోతూందని తెలుస్తూంది.

మార్క్సు, ఎంగెల్సుల తత్వదృష్టి ప్రకారం ఒక కణంలోలేని గుణాలు సమూహంలో రావచ్చును. కణంలోలేని నిర్ణయత్వం కణసముదాయంలో రావడం ఈ అభిప్రాయానికి అనుగుణ్యంగా ఉంది.

అనిర్దేశ్య సిద్ధాంతం వ్యక్తిగతమైన సూక్ష్మకణాలగతి అనిర్దేశ్యమని చెప్పి, యాంత్రిక భౌతికవాదమును త్రోసివేసిందేగాని, కణసముదాయముల ప్రవర్తనలో క్రమగతిని తెలిసికొనుట అసాధ్యమని చెప్పలేదు. పదార్థముయొక్క ప్రాముఖ్యతను భౌతికవాదమును పోగొట్టలేదు అనిర్దేశ్య సిద్ధాంతము మార్క్సు ఎంగెల్సుల అభిప్రాయాలకి అనుగుణ్యంగాఉంది, వారి గతితార్కిక భౌతికవాదాన్ని కొంత బలపరుస్తూంది. అంతేగాని అది విశ్వంలోని నిర్ణయత్వాన్నీ క్రమపద్ధతినీ అంతా త్రోసివేసి, ఛాన్సుకు సంపూర్ణ స్వాతంత్ర్యాన్నిచ్చిందనుకొనుట పొరపాటు.

★

---

(14 వ పేజీ తరువాయి)

వోపికతోవిన్నా. నాకతనంటే ప్రేమ లేకపోవడంవల్ల - పై పెచ్చు అతనికి తప్పత్రాగుడు అలవాటైనందువల్ల మేమిద్దరం వేరుగా ఉండటమే ఉచితమని నాకుతోచింది. అందుకు అతనూ ఒప్పుకున్నాడు.

దేశాచారం మమ్మల్ని కృత్రిమమైన నిర్బంధ బాంధవ్యంలోపెట్టి, మాపీకలకు ఉచ్చు తగిలించింది.

చాలా ఆలోచించగా మేము గుజరాతీలమనే సంగతి స్ఫురణకొచ్చింది. బాడోదా చట్టం ప్రకారంవిడాకులు ఇచ్చుకోవచ్చు అనుకున్నాము. అదేకనక లేకపోతే ఇక నా గతేమిటి ?